తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
19 జూలై 2026



# కూతురు, ఇద్దరు మనవరాళ్ల అదృశ్యం

**• ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన**



**కల్హేర్, జూలై 18 (జనంసాక్షి):** కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామానికి చెందిన తాడబోయిన అంజయ్య కుమార్తె కయ్యా ముక్తబాయి (23) తన ఇద్దరు కుమార్తెలతో కలిసి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. సమాచారం ప్రకారం, ముక్తబాయికి ఏడు సంవత్సరాల క్రితం కొత్తపల్లి గ్రామానికి చెందిన శంకర్‌తో వివాహం జరిగింది. వీరికి అనూష (4), అమృత (2) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన విభేదాల కారణంగా ముక్తబాయి గత 15 రోజులుగా బీబీపేట్ గ్రామంలోని తన తల్లిదండ్రుల వద్ద నివసిస్తోంది. ఈ నేపథ్యంలో జూలై 13 ఉదయం ముక్తబాయి తన ఇద్దరు కుమార్తెలను వెంట తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఆమెతో పాటు చిన్నారుల ఆచూకీ తెలియరాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ముక్తబాయి తండ్రి తాడబోయిన అంజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ముక్తబాయి, ఆమె ఇద్దరు కుమార్తెల ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఆర్‌సీపురం, కొల్లూరు పోలీస్ స్టేషన్లకు కొత్త ఎస్‌హెచ్‌వోలు

**• సైబరాబాద్ కమిషనరేట్‌లో ఇన్‌స్పెక్టర్ల బదిలీలు**



**రామచంద్రాపురం,జులై 17(జనంసాక్షి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పరిపాలనా కారణాలతో పలువురు సివిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గతంలో ఆర్‌సీ పురం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహించిన జగన్నాథ్ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో జి.లాలు నాయక్ నూతన ఎస్‌హెచ్‌వోగా నియమించారు. అలాగే, సైది రెడ్డిని కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా నియామకమయ్యారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపాయి.

# విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యానికి తావులేదు

**• తెలంగాణ మైనార్టీ గురుకులాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**







**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జులై 18(జనం సాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్య, వసతి, భోజనం, ఆరోగ్య సేవలు, మౌలిక సదుపాయాలను పరిశీలించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద, వెనుకబడిన, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. గురుకులాల్లో మౌలిక సదుపాయాలు, తాగునీరు, హాస్టల్ నిర్వహణ, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం వెచ్చిస్తున్న ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని, గురుకులాలు విద్యా నాణ్యతలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీవో అర్చన, తహసీల్దార్ తబితా రాణి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణం నిలిపివేయాలి

**• అఖిలపక్ష డిమాండ్**



**నాగర్‌కర్నూల్, జూలై 18 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ పట్టణంలోని సర్వే నంబర్ 367లో ప్రభుత్వ భూమిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ సర్వే నంబర్ 367 ప్రభుత్వ భూమి అని అధికారిక రికార్డులు స్పష్టం చేస్తున్నాయని, అది నిషేధిత జాబితాలో ఉన్న భూమి కావడంతో అక్కడ నిర్మాణం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు స్వంత లేదా చట్టబద్ధంగా కొనుగోలు చేసిన స్థలాల్లోనే కార్యాలయాలు నిర్మించుకోవాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించడం సమంజసం కాదన్నారు. పేదలపై కఠినంగా వ్యవహరించే అధికారులు ఈ నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే నిర్మాణాన్ని నిలిపివేయాలని, లేదంటే లోకాయుక్తను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని నిర్మాణాన్ని ఆపాలని కోరారు. ప్రభుత్వం నిర్మాణాన్ని కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భవనాన్ని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల హాస్టల్‌గా మార్చాలని ఉద్యమిస్తామని అఖిలపక్ష నాయకులు ప్రకటించారు.

# మెదక్ ఖిల్లాలో టాలీవుడ్ నటులు

**• సందర్శించిన ప్రముఖ సినీ నటుడు మంచు విష్ణు**







**మెదక్ టౌన్ జులై 18, (జనంసాక్షి):** తెలంగాణలోనే పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ పట్టణంలోని చారిత్రాత్మక మెదక్ ఖిల్లా ను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సిఎస్ఐ చర్చ్ ను సందర్శించారు. ఖిల్లా లోని చారిత్రిక నిర్మాలను పరిశీలిస్తూ వాటి విశిష్టతను. చర్చి గురించి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన మెదక్ ఖిల్లా ను రాష్ట్రంలోని ప్రముఖ పర్యటనక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటే దేశ విదేశీయుల నుంచి పర్యాటకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే తాను నిర్మించబోయే తదుపరి సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను మెదక్ ఖిల్లాలో చిత్రీకరించే ఆలోచన ఉందని తెలిపారు.

మెదక్ను చర్చి సందర్శించుకోవడం తదుపరి సినిమాకు సంబంధించిన కొన్ని సమావేశాలను మెదక్ లో చిత్రీకరించే ఆలోచన ఉంది అని తెలిపారు. చర్చ్ ను సందర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు "కలెక్టర్ నాగేష్ " టూరిజం జిల్లా అధికారి రమేష్. మున్సిపల్ చైర్ పర్సన్ " కానుగు రాధిక భూపతి రాజ్ " వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. మందుగుల్ల గంగాధర్. గంట సంపత్. అఖిల్. హరిత. అరుణ. బాల్రాజ్. నవీన్. కో ఆప్షన్ తహేర్ నాయకులు బొజ్జ పవన్. రాగి అశోక్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు అవగాహన

**• ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ కీలక సూచనలు**

**నర్సాపూర్, జూలై 18 (జనంసాక్షి):** నర్సాపూర్ రైతు వేదికలో శనివారం మండలంలోని రైతులకు "ఎల్ నినో (జుశ్రీ చీఱశీ) పరిస్థితులు మరియు ప్రత్యామ్నాయ పంటలు" అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం, పంటల పెరుగుదలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. రైతులు వాతావరణ సూచనలను నిరంతరం గమనిస్తూ పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని, తక్కువ నీరు అవసరమయ్యే కంది, పెసర, జొన్న, మినుము వంటి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఒకేసారి మొత్తం విస్తీర్ణంలో విత్తకుండా దశలవారీగా విత్తడం, నీటి వినియోగాన్ని పొదుపుగా నిర్వహించడం, నేలలో తేమను కాపాడే చర్యలు చేపట్టడం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించిన యాజమాన్య పద్ధతులను పాటించడం అవసరమని పేర్కొన్నారు. అలాగే రైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులను సంప్రదించి మండలానికి అనుగుణమైన ప్రత్యామ్నాయ పంటల వివరాలను తెలుసుకుని సాగు చేయాలని, తాజా సాంకేతిక సూచనలు మరియు వాతావరణ ఆధారిత సలహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, మున్సిపల్ కమిషనర్ సాయి కుమార్, వ్యవసాయ అధికారి దీపిక, వ్యవసాయ విస్తరణాధికారులు, హార్టికల్చర్ అధికారి మహేశ్వరి, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జూలై 20న ప్రజావాణి కార్యక్రమం రద్దు

• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి, జూలై 18(జనంసాక్షి): ఈ నెల 20వ తేదీ (సోమవారం) జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లాస్థాయిలో ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, పంటల సాగు,గ్రౌండ్ వాటర్,విద్యుత్, తాగు నీటి సరఫరా,సీజనల్ వ్యాధుల నివారణ నియంత్రణ చర్యలు తదితర అంశాలపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, అదే రోజు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. తదుపరి సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# వనదుర్గమ్మ సన్నిధిలో.. ప్రముఖ నటుడు

• పర్యాటక, చిత్ర సీమకు దోహదం ..





పాపన్నపేట, జూలై 18 (జనంసాక్షి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శనివారం తెలుగు చలన చిత్ర ప్రముఖ నటుడు మంచు విష్ణు దుర్గా భవాని మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు,సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఏడుపాయల దేవస్థాన ప్రాంత విశిష్టతను ఆయనకు వివరించారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌లో క్రియాశీలకంగా ఉన్న హీరో విష్ణు ఈ ప్రాంతానికి రావడం చిత్రసీమ, పర్యాటక అభివృద్ధికి దోహదపడనుంది. ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్,పర్యాటక శాఖాధికారి రమేష్,ఆలయ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# లోక్ అదాలత్‌లో 11 చెక్‌బౌన్స్ కేసుల పరిష్కారం..



నర్సాపూర్, జూలై 18 (జనంసాక్షి): మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్‌లో 11 చెక్‌బౌన్స్ (ఎన్ఐ యాక్ట్) కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యాయి. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి, ఎం. హేమలత మాట్లాడుతూ.. చెక్‌బౌన్స్ కేసుల్లో కోర్టు వివాదాలను కొనసాగించడం కంటే స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా పరస్పర రాజీ కుదుర్చుకుని సత్వర న్యాయం పొందడం ఉత్తమమన్నారు. రాజీ ద్వారా శత్రుత్వానికి ముగింపు పలికి స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించవచ్చని సూచించారు. స్కైక్రో ఇండియన్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఆరు కేసులు, ఇతర ఐదు ఎన్ఐ యాక్ట్ కేసులు కలిపి మొత్తం 11 కేసులను రాజీ ద్వారా పరిష్కరించారు. ఒప్పందం ప్రకారం బాధితులకు మొత్తం రూ.14.08 లక్షలు చెల్లించి, న్యాయమూర్తి, ఇరువర్గాల న్యాయవాదుల సమక్షంలో చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. శ్రీనివాస్ గౌడ్, లోక్ అదాలత్ బెంచ్ సభ్యుడు శాస్త్రుల మధు శ్రీ శర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాది కాట్రోత్ రాజు నాయక్, న్యాయవాదులు కృష్ణస్వామి, ఎం. మన్మోహన్, సిహెచ్. స్వరూపరాణి, ఏ. శ్రీనివాస్, పి.సుధాకర్, అల్లీపేట సాయిరాం, జాట్రోత్ రవి నాయక్, ఎం.ఏ. బేగ్, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి శిక్షణకు

# గడ్డంపల్లి సర్పంచ్ వెన్నెల శేఖర్ ఎంపిక



తెలకపల్లి, జూలై 18, (జనంసాక్షి): హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్ హెచ్ఆర్డీ)లో జూలై 16 నుంచి 18 వరకు నిర్వహించిన గ్రామసభ సామర్థ్యాభివృద్ధి శిక్షణలో మండల పరిధిలోని గడ్డంపల్లి సర్పంచ్ వెన్నెల శేఖర్ రాష్ట్రస్థాయి శిక్షణకు ఎంపికైనట్లు శనివారం ఆమె తెలిపారు. శిక్షణలో గ్రామపంచాయతీ పాలనలో పారదర్శకత, గ్రామసభల సమర్థ నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, స్థానిక సంస్థల బలోపేతం, నాయకత్వ నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సంస్థ డైరెక్టర్ సంతోష్ కుమార్, ఐఏఎస్, కోర్సు సమన్వయకర్తల చేతుల మీదుగా వెన్నెల శేఖర్‌కు పత్రాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయి శిక్షణకు ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వీరభద్రున్నీ

# దర్శించుకున్న ఆర్టీసీ డిపో మేనేజర్



రాయికోడు, జూలై 18, (జనంసాక్షి): మండల కేంద్రమైన రాయికోడ్‌లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రున్నీ శనివారం జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు మేనేజర్కు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ జూనియర్ అసిస్టెంట్ ఇందూరు కృష్ణ శాలువాతో డిపో మేనేజర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సంఘయ్య స్వామి,జుట్టు బసవరాజ్ స్వామి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు సరఫరాకు అంతరాయం



చిన్నశంకరంపేట, జూలై 18(జనంసాక్షి): 33 కెవి చిన్నశంకరం పేట సబ్‌స్టేషన్ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు మండల పరిధిలోని చిన్నశంకరంపేట, టౌన్, రుద్రారం, చందంపేట, కామారం, గ్రామాలకు విద్యుత్ అంతరాయం జరుగుతోందని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ దినకర్ తెలిపారు. అలాగే 11 ఏఐ పరిధిలో విద్యుత్తు సరఫరాలో మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతోంది వినియోగదారులు సహకరించాలని ఏఈ దినకర్ తెలిపారు.

# పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసిన చైర్ పర్సన్ కొండా శ్వేత



నారాయణపేట జూలై 18(జనంసాక్షి): నారాయణపేట పట్టణంలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్ తెల్లవారు జామున 5 గంటలకే మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పారిశుద్ధ్య కార్మికుల హాజరును ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పట్టణంలోని సైన్స్ పార్క్,స్వామి వివేకానంద పార్క్ రోడ్డు పరిసర ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచాలని, పారి శుద్ధ్య పనులను సమర్థ వంతంగా నిర్వహించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బంది నిరం తరం పనిచేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్ర మంలో వైస్ చైర్‌పర్సన్ మంజుల, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ యువ సంగ్రామ సదస్సుకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



గుమ్మడిదల, జూలై 18 (జనంసాక్షి): బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు గుమ్మడిదల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బయలుదేరారు. పార్టీ జెండాలతో, నినాదాలతో ఉత్సాహంగా సదస్సుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యువత రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. సరూర్‌నగర్‌లో జరిగే ఈ సదస్సు యువతకు రాజకీయ దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, యువజన విభాగం నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల చదువుపై దృష్టి పెట్టాలి



నిజాంపేట, జూలై 18 (జనంసాక్షి): తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయురాలు సాగరిక అన్నారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పిల్లల చదువుల పట్ల దృష్టి పెట్టి, ప్రతి రోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వర్షాభావ పరిస్థితి

# ఉద్యాన పంటల్లో నీటి సంరక్షణ పద్ధతులు

• బిందు సేద్యం, మల్చింగ్ విధానాలతో నీటిని పొదుపుగా వాడుకోవాలి

• జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం వెంకటేశం



నాగర్‌కర్నూల్, జూలై 18 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా ప్రస్తుత వర్షభావ పరిస్థితుల్లో రైతులు తనకున్న పరిమిత నీటి వనరులను బిందు సేద్యం మరియు మల్చింగ్ విధానాల ద్వారా సమర్థవంతంగా వినియోగించుకొని కూరగాయలు, పండ్ల తోటలు పామాయిల్ తోటలు సంరక్షించుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి వెంకటేశం తెలియజేశారు. లింగసాని పల్లి గ్రామం బిజినపల్లి మండలం కి చెందిన రైతు శ్రీశైలం బిందు సేద్యం మరియు మల్చింగ్ వంటి నీటి పొదుపు విధానాలతో సాగు చేస్తున్నటువంటి కూరగాయల తోటను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న మల్చింగ్ రాయితీని మరియు బిందు సేద్యం ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిందు సేద్యం పై క్యాటగిరిని బట్టి 70శాతం నుంచి 90శాతం వరకు ప్రభుత్వం నుంచి రాయితీ కలదు, అదేవిధంగా మల్చింగ్ పై ఎకరానికి 8000 చొప్పున హెక్టర్ కి 20,000 వరకు సబ్సిడీ కలదు, సకాలంలో సస్య రక్షణ చర్యలు మరియు సూక్ష్మ పోషకాల పిచికారీ చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు.

అనంతరం తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలో రైతు చంద్రారెడ్డి సాగు చేస్తున్న ఐదున్నర ఎకరాల లేత పామాయిల్ తోటను పరిశీలించారు. మొక్కజొన్న పంట నుండి ఆయిల్ పామ్ తోటను ఎంపిక చేసుకున్నందుకు రైతులను అభినందించారు. బిందు సేద్యం యూనిట్ ని పరిశీలించి నీటి పొదుపుగా వాడుకోవాలని పామోయిల్ రైతుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి తో పాటు నాగర్ కర్నూల్ డివిజన్ ఉద్యాన అధికారి కన్నా జగన్, విస్తరణ అధికారి దేవేందర్, ఫ్రీ యూనిక్ కంపెనీ అధికారులు శివ భార్గవ్, కుర్మయ్య లు పాల్గొన్నారు.

## ఎల్‌నీనో (వర్షాభావ) పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

**పెద్ద శంకరంపేట, జూలై 18 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులపై ఎల్ నినో ప్రభావంతో కురిసే తక్కువ వర్షాన్ని తట్టుకునేందుకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు (అరుతడి పంటలు) వేసుకోవాలని, ఆధునిక నీటి యజమాన్య పద్ధతులను పాటించాలని పంటలు నీటి ఎద్దడి 19:19:19, పొటాషియం నైట్రేట్ వంటి నీటిలో కరిగే ఎరువులను పిచికారి చేయడం వల్ల పంటకు తక్షణ ఉపశమము లభిస్తుందని వ్యవసాయ అధికారి రైతులకు వివరించారు. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడి తో, ఎక్కువ దిగుబడి ఇచ్చే సజ్జలు, కొర్రలు, రాగులు వంటి చిరుధాన్యాలు కందులు, పెసర్లు, మినుములు, వేరుశనగ, పొద్దు తిరుగుడు వంటి నూనె గంజల పంటలు ఈ పరిస్థితికి ఉత్తమ ప్రత్యామ్నయాలు అని మండల తాసిల్దార్ రైతులకు వివరించారు. ఈ సంక్షోభ పరిస్థితుల్లో రైతులు



అధైర్య పడకుండా, అధికారులు సూచించిన యజమాన్య పద్ధతులు పాటించి పంటల నష్టాల నుండి బయటపడాలని వ్యవసాయ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో పేట మండల తాసిల్దార్ నారాయణ, వ్యవసాయ శాఖ అధికారి నాగం కృష్ణ, మండల సొసైటీ సీఈవో రవి, గ్రామ సెక్రటరీలు, గ్రామ సర్పంచ్లు, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శంకుస్థాపనలకు రావాల్సిందిగా మంత్రులకు ఆహ్వానం

**కోహెడ, జూలై 19 (జనంసాక్షి):** కోహెడ వ్యవసాయ మార్కెట్ యార్డులో వివిధ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి రావాల్సిందిగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల - జయరాజు శనివారం ఆహ్వానం పలికారు. హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి కోహెడ వ్యవసాయ మార్కెట్ యార్డులో వివిధ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి రావాల్సిందిగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బోయిని నిర్మల - జయరాజు కోరారు. అందుకు మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.



## హార్ట్ టూ హెల్ప్ సేవాలు అభినందనీయం

- విద్యార్థులకు నోటుపుస్తకాల అందజేత



**శివ్వంపేట, జూలై 18 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యాభ్యాసంలో ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం శివంపేట్ మండలంలోని చండి, పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. దాత కె.వి. సోమయాజులు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, విద్యుత్ శాఖ వారి సహకారంతో మొత్తం 50 మంది పదో తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి ఏడు నోటు పుస్తకాలు చొప్పున ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులు విద్యార్థులకు ఉద్బోధించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి విద్యా సామగ్రి అందించడం అభినందనీయమని, దాతకి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవినాయక్, ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయులు సధన్ కుమార్, శ్రీధర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, వామనశర్మ, శ్రీవాణిలతోపాటు విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాలడుగు సుధాకర్



**జడ్చర్ల, జూలై 18 (జనంసాక్షి):** మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీలో నిర్వహించిన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 20న హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం వద్ద చేపట్టే 24 గంటల మహాదీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 60 ఏళ్లు నిండిన కార్మికులను రిటైర్డ్ చేయడంతో పాటు, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. 2012--2014 మధ్య కార్మికుల వేతనాల నుండి కట్ చేసిన ఈపీఎఫ్ నిధులు, పెనాల్టీలు చెల్లించడంలో జరుగుతున్న జాప్యంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శానిటేషన్, వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ సిబ్బందికి సర్క్యులర్ ప్రకారం అందాల్సిన సెలవులు, యూనిఫాంలు, పనిముట్లు సకాలంలో అందించాలని, కార్మికుల బదిలీలతో వారు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను ఆపాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ మేనేజర్ లక్ష్మన్నకు వినతిపత్రం ఇచ్చామని, జూలై 30లోపు స్పందన లేకపోతే ఆగస్టు నుండి విధులను బహిష్కరించి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ నాయకులు ఆకుల వెంకటేష్, అంజమ్మ, యాదయ్య, వెంకటయ్య, విద్యాసాగర్, అలివేలు, మహేష్, నరేందర్, కలమ్మ, స్వరూప, నరసమ్మ, దేవమ్మ, బాలమ్మ, అరుణ, అనూష, భీమమ్మ, శ్రీను, సాయి, కృష్ణయ్య 60 మంది కార్మికులు పాల్గొన్నారు. నోయిడా పోరాటానికి రూ. 1,720 సంఘీభావ నిధిని అందజేశారు.

# వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేసుకోవాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి భూలక్ష్మి

**రేగోడు, జూలై18(జనంసాక్షి):** వర్షాభావ పరిస్థితులకు అనుగునంగా పంటలు వేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి భూలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రమైన రేగోడు రైతు వేదికలో రైతులకు ఎల్నినో (El Nio) ప్రభావం, పంటల మార్పిడి విధానం, పంటల సంరక్షణ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ, ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉండే వరి వంటి పంటలకు బదులుగా మొక్క జొన్న, జొన్న, సజ్జ, కొర్ర, రాగులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు.నేల స్వభావం, వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటల మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు చీడపీడలు, తెగుళ్ల నివారణలో కూడా ప్రయోజనం ఉంటుందని వివరించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ సూచనలు, శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిస్తే సాగు ఖర్చులు తగ్గి,మెరుగైన దిగుబడులు సాధించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో నాయకులు రేగోడ్ మాజీ సర్పంచ్ విజయభాస్కర్,మాజీ కో-ఆప్షన్ సభ్యులు చోటు మియా, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గున్న సంగమేశ్వర గుప్త, మల్లికార్జున్, రైతులు హనుమంతు,నారాయణ, సంగమేశ్వర్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కంది కేంద్ర కారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**సంగారెడ్డి బ్యూరో, జూలై 18(జనంసాక్షి):** జాతీయ న్యాయ సేవా సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర కంది కేంద్ర కారాగారాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

తనిఖీలో భాగంగా కారాగారంలోని ఖైదీల నివాస గదులు, వంటశాల, ఆహార నిల్వ గదులు, కారాగార ఆవరణను పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, ఆరోగ్య సేవలు, కుటుంబ సభ్యులతో భేటీ అవకాశాలు, బెయిలు సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఖైదీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కారాగార అధికారులకు సూచించారు. ఖైదీల కేసుల పరిష్కారానికి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని, అవసరమైతే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఆమె తెలిపారు.

కారాగారంలోని న్యాయ సహాయ కేంద్రాన్ని పరిశీలించి, ప్రతి అర్హ ఖైదీకి న్యాయ సహాయం అందేలా జిల్లా న్యాయ సేవా సంస్థ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఖైదీలకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశోధించారు.

కారాగారంలో పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖైదీల హక్కుల పరిరక్షణ, మానవతా దృక్పథంతో న్యాయ సేవలు అందించడం జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రధాన లక్ష్యమని జి. భవాని చంద్ర తెలిపారు. ఖైదీల సంక్షేమం కోసం ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు.ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, కేంద్ర కారాగార అధికారి సంతోష్ కుమార్ రాయ్, న్యాయవాదులు, కారాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంకటేష్ ఎన్నిక



**అమరచింత ఆత్మకూరు జూలై 18 (జనంసాక్షి):** మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవి మాత కళ్యాణమండపంలో శనివారం నాడు ఆర్యవైశ్య ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల్లో సమీప అభ్యర్థి కొండ సత్యనారాయణ పై వెంకటేష్ ఆరు ఓట్ల మెజార్టీ పై విజయం సాధించాడు ఎన్నికైన వెంకటేష్ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న మీ అందరికీ ధన్యవాదాలు సంఘ అభివృద్ధి కోసం నేను కృషి చేస్తాను అని కార్యక్రమం లో మాట్లాడడం జరిగింది అనంతరం సంఘ సభ్యులు శాలువాలు పూలమాలలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సిఎన్ శ్రీను శెట్టి లక్ష్మీనారాయణ శివరాములు నాగరాజు దోమ శీను సహదేవుడు పరమేశు జనార్ధన్ ప్రవీణ్ జగదీష్ రవి తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు తరలిన కొల్చారం మండల యువ నాయకులు



**కొల్చారం, జూలై 18(జనంసాక్షి):** కొల్చారం మండలం నుంచి హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నిర్వహిం చనున్న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు మండల యువత విభాగం నాయకులు, వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు తరలివెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న సమా వేశానికి కొల్చారం మండల యువత విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు,తుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఆరే రవీందర్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు బైకరి శ్రీకాంత్, వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు చక్కరి మహేష్, సుధాకర్ రాజు, వనమాల శ్రీధర్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం

- యువత భవిష్యత్తుకు చరమగీతం పాడారు..
- పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- యువ సంగ్రామ సదస్సుకు కదిలిన గులాబీ దండు

**పటాన్చెరు, జులై 18 (జనంసాక్షి):** అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ యూత్ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నేడు జాబ్ క్యాలెండర్ విడుదల చేయమంటే ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేస్తోందని.. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు 2028 ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగరం ఖాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియం వేదికగా ఏర్పాటు చేసిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో 1200 వాహనాల్లో గులాబీ శ్రేణులు బయలుదేరి వెళ్లాయి. శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ర్యాలీని జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పటాన్చెరు పురవీధుల గుండా ఓఆర్ఆర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అరచేతిలో స్వర్గం చూపించి అందలమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి.. ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని.. 2028లో తిరిగి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యువత, విద్యార్థి, నిరుద్యోగులకు సువర్ణ యుగం రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి, మహిళ, కార్మిక విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా స్కూల్ కొండపాక నిర్మించాలి

**కొండపాక, జులై 18 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మంజూరైన యంగ్ ఇండియా స్కూల్ ను మా మండల పరిధిలోని నిర్మాణం చేపట్టాలని సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసి వినతిపత్రం సమర్పించిన యంగ్ ఇండియా స్కూల్ సాధన సమితి అఖిలపక్ష నాయకులు కొండపాక మండల కేంద్రంలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ యంగ్ ఇండియా స్కూల్ సాధన సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమస్యను సానుకూలంగా పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా స్కూల్ సాధన సమితి సభ్యులు, అఖిలపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ది పవన్



**రాయికోడ్, జులై 18 (జనంసాక్షి):** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాయికోడ్ మండలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు దాదువై పవన్ కుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాల రాకతో వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని,ఈ క్రమంలో మలేరియా, టైఫాయిడ్,డెంగు వంటి విష జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గుర్తు చేశారు.ప్రజలంతా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తేనే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. దోమకాటు నుండి రక్షణ పొందడానికి నిద్రించే సమయంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దోమతెరలను వినియోగించాలన్నారు.వాతావరణ మార్పుల వల్ల వచ్చే చిన్నపాటి అనారోగ్యానికి సైతం అశ్రద్ధ చేయకూడదని, ముఖ్యంగా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే స్వయం వైద్యం చేసుకోకుండా ఏ చిన్న లక్షణం కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన సలహాలు, మందులు వాడాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు



**మహమ్మదాబాద్,జూలై18 (జనంసాక్షి):** మహ్మదాబాద్ మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ పి.వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నిర్వహించారు.
ఈసందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ,ఉపసర్పంచి.ఈహన్మంత్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హస్తాబాద్ వెంకటరామిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బి.రామకృష్ణ,బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బచ్చనోల్ల కృష్ణయ్య,కోట్ల రాములు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువజన విభాగం సభ్యులు,గ్రామ పెద్దలు,అభిమానులు,గ్రామస్తులు పాల్గొని పి.వెంకట్రాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి



**వెల్దుర్తి, జులై 18 (జనంసాక్షి):** కావలసినన్ని వర్షాలు పడకపోవడంతో రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురి కావద్దని. వరికి ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని వెల్దుర్తి, మాసాయిపేట మండలాల వ్యవసాయ శాఖ అధికారులు ఝాన్సీ, కవితలు అన్నారు శనివారం వెల్దుర్తి, మాసాయిపేట మండలాలలోని రైతు వేదికలలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెసర మినుము జొన్నలు కందులు సజ్జలు కొర్రలు వంటి తదితర తక్కువ నీటితో పండే పంటలు సాగుచేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అందరూ ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో గ్రామ అభివృద్ధి



**వెల్దుర్తి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో విగ్నేశ్వర అన్నారు శనివారం వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల కార్యదర్శిలు సర్పంచులు ఆయా శాఖల అధికారులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే మూడు సంవత్సరాలకు సంబంధించి గ్రామాల అభివృద్ధి కొరకు ప్రణాళికలను తయారు చేయాలని అందుకు సర్పంచులు ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని ఆయన కోరారు. సీజనల్ వ్యాధులు సోగకుండా గ్రామాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని ఆయన సూచించారు

## కస్తూరిబా కళాశాల విద్యార్థులను అభినందన వెల్లువ

- బహుమతులు అందించిన మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి



**చేర్యాల, జులై 18(జనంసాక్షి):** చేర్యాల కస్తూర్బా కళాశాలలో ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థి తుర్కపల్లి సుష్మకి 500/498 మార్కులు వచ్చిన సందర్భంగా విద్యార్థి ప్రతిభను గుర్తించిన చేర్యాల వాస్తవ్యులు మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు యారవ ఆరోగ్య రెడ్డి రూ. 5001 బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో జూలై 20 నుంచి టీఎస్ సిపిఎస్ఈయు జాగరణ యాత్ర



**సదాశివపేట, జూలై18 (జనంసాక్షి):** పభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అమలులో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని కోరుతూ టీఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనజాగరణ యాత్ర జూలై 20న సంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశించనుంది.
జూలై 20 సాయంత్రం 6 గంటలకు జహీరాబాద్, రాత్రి 8 గంటలకు సదాశివపేట, జూలై 21 ఉదయం 9 గంటలకు సంగారెడ్డిలో యాత్ర కొనసాగుతుందని టీఎస్ సిపి ఎస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉపాధి లేక రోడ్డున పడిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు



**మెదక్ టౌన్ జులై 18, (జనంసాక్షి):** మెదక్ అగ్నిమాపక శాఖలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న స్లీపర్, కంప్యూటర్ ఆపరేటర్లకు గత రెండు సంవత్సరాల నుండి జీతాలు లేక పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించింది .గత ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు కంటిన్యూషన్ ఆర్డర్ రాలేదు. రెండు సంవత్సరాల నుండి మేము ఖాళీగా ఉంటూ కూలీ నాలి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నట్లు వారు జనంసాక్షితో వెల్లడించారు. మేము విధులు నిర్వహించలేక,జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.

## గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న.. సతీష్ గౌడ్



**వెల్దండ, జులై 18 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో తన కుమారుడు మట్ట సతీష్ గౌడ్ చదువుతున్న వోక్సెన్ బిజినెస్ స్కూల్ వార్షికోత్సవం కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శనివారం హాజరయ్యారు. జూబ్లీహిల్స్ లోని జెసి ఆర్ కన్వెన్షన్ హాల్లో బి.బి.ఏ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు.ఉన్నత చదువులు చదివి జీవితంలో మరింత ఎదగాలని, సమాజానికి గొప్పగా సేవ చేయాలని బీ.బీ.ఏ గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న తమ కుమారుడు మట్ట సతీష్ గౌడ్ ను ఆశీర్వదించారు.

## ఈత మొక్కలను రక్షించాలి

• ఎక్సైజ్ సిఐ నరేందర్



వెల్దుర్తి, ఏప్రిల్ 18 (జనంసాక్షి): నాటిన ప్రతి ఈతముక్కలను సంరక్షించ వలసిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందని రామాయంపేట ఎక్సైజ్ సిఐ నరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మాసాయిపేటలోని ఎల్లమ్మ ఆలయం వద్ద, చెరువు వద్ద గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి తో కలిసి సిఐ నరేందర్ ఈత మొకలను నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాసాయిపేటలో 500 ఈత మొక్కలను నాటడం జరిగిందన్నారు నాటిన ప్రతి మొక్కను రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉంటుందని ఈతవనాలు విరివిగా పెరిగితే గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందని వారన్నారు .

## పేటలో 4 గంటలు విద్యుత్ అంతరాయం

నారాయణపేట జులై18 (జనంసాక్షి) : నారాయణపేట పట్టణం 33/11కె.వి. ఉప విద్యుత్ కేంద్రం లో మరమ్మత్తు పనుల కారణంగా ఆదివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ని యాదగిరి రోడ్డు ఫీడర్, చిల్డ్రన్ ఆసుపత్రి ఫీడర్, సివిల్ -1, సివిల్ -2, సత్యసాయి ఫీడర్ , వీ.ఐ.పి. ఫీడర్ లకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గృహ వినియోగదారులు ,వ్యాపారస్తులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## రోడ్డు విస్తరణలో నష్టపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలి

• సర్పంచ్ చెన్నయ్య



కొత్తపల్లి జులై 18 (జనంసాక్షి): కొత్తపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయి నటు వంటి బాధితులకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మున్నూరు చెన్నయ్య కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి కి లెటర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీపై ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

• నాణ్యమైన ఆహారం, పరిశుభ్రతకు ప్రాధాన్యం





తెలకపల్లి,జూలై 18, (జనంసాక్షి): ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాకొండ గ్రామంలోని తెలకపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఎంపీడీవో వెంకటయ్య శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో 455 మంది విద్యార్థినులు ఉన్నందున వారికి నాణ్యమైన, పోషకాహారం కలిగిన తాజా ఆహారం అందించాలని, వసతి గృహ పరిసరాలు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు వినియోగించరాదని, వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే ప్రతిరోజూ ఆహారం అందించాలని సూచించారు. తనిఖీలో అల్పాహారంతో ఇవ్వాల్సిన అరటిపండ్లు పూర్తిగా పండకపోవడంతో వాటిని వెంటనే మార్చాలని, మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వసతి, ఆహారం, విద్యా సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

• గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ ఉద్యోగులకు మొండి ిచెయ్యి
• ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో టీజేఎంయూకు మద్దతు ఇవ్వండి
• హనుమంతు ముదిరాజ్, తోపాజి అనంత కిషన్ పిలుపు



సంగారెడ్డి బ్యూరో, జూలై 18(జనంసాక్షి): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టిందని టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, యూనియన్ గౌరవాధ్యక్షుడు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ అన్నారు. త్వరలో జరగనున్న టీజీఎస్ఆర్టీసీ కార్మిక సంఘ ఎన్నికల నేపథ్యంలో శనివారం జహీరాబాద్ డిపోలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉందన్నారు. గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తోందని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.

టీజేఎంయూ 2017లో ఆవిర్భవించినప్పటి నుంచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని నిరంతరంగా పోరాటం చేస్తోందని, 2019లో రాష్ట్రవ్యాప్తం గా డిపోలలో కార్మిక చైతన్య యాత్ర నిర్వహించి విలీనానికి తొలి సమ్మె నోటీసులు ఇచ్చిన యూనియన్ టీజేఎంయూనేనని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుండటం స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైతే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు, సంక్షేమ సౌకర్యాలు, సామాజిక గౌరవం లభిస్తాయని పేర్కొంటూ, ఈ లక్ష్య సాధన కోసం టీజేఎంయూకు ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగులను కోరారు.

ఈ సమావేశంలో టీజేఎంయూ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి, సంగారెడ్డి ప్రాంతీయ కార్యదర్శి అంజయ్య గౌడ్, హైదరాబాద్ నగర ప్రాంతీయ కార్యదర్శి బుల్లెట్ పాండు, జహీరాబాద్ డిపో అధ్యక్షుడు జిలాని, కార్యదర్శి నరసింహాతో పాటు యూనియన్‌కు నాయకులు పాల్గొన్నారు.

## గద్వాల డీఈఓ ఆఫీసులో 'కిట్ల' భాగోతం:

# నిబంధనలు గాల్లోకి.. ప్రైవేట్ వ్యక్తికి లక్షల కాంట్రాక్ట్?

• తప్పు కప్పిపుచ్చుకునేందుకు అధికారి తంటాలు!
• స్కూల్ యాజమాన్యాలతో రహస్య సమావేశం
• నాకేమీ ఇవ్వలేదని చెప్పండి అని బతిమిలాడినట్లు సమాచారం!



గద్వాల, జూలై18(జనంసాక్షి): గద్వాల జిల్లా విద్యాశాఖ కార్యాలయం మరోసారి వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన రకాల కిట్ల కొనుగోళ్లు, సరఫరాలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నట్లు తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, లక్షలాది రూపాయల విలువైన ఈ పథకాన్ని జిల్లా విద్యాశాఖలోని ఒక ముఖ్య అధికారి ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యానికి కట్టబెట్టడం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**అసలేం జరిగింది?**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు మరియు పేద పిల్లలకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయల బడ్జెట్‌తో స్టూడెంట్ కిట్లు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రిని మంజూరు చేస్తుంది. ఈ కిట్ల పంపిణీ మరియు లోకల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. దీని ప్రకారం స్థానిక స్వయం సహాయక సంఘాలకు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, గద్వాల జిల్లాలో మాత్రం సీన్ రివర్స్ అయింది. జిల్లా విద్యాశాఖకు చెందిన సదరు అధికారి, ఎలాంటి టెండర్లు గానీ, ప్రాతిపదికలు గానీ లేకుండా ఏకపక్షంగా వ్యవహరించారనే విమర్శలు వస్తున్నాయి. ఓ ప్రముఖ ప్రైవేట్ పాఠశాల నడుపుతున్న వ్యక్తితో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుని, ప్రభుత్వ పాఠశాలల కిట్ల సరఫరా బాధ్యతలను ఆ ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో పెట్టారని సమాచారం. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున కమీషన్లు చేతులు మారినట్లు విద్యాశాఖ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

**తప్పు కప్పిపుచ్చుకునేందుకు 'రహస్య' సమావేశాలు!**

ఈ అక్రమ కాంట్రాక్ట్ వ్యవహారం బయటికి పొక్కడం, ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లే అవకాశం ఉండటంతో సదరు అధికారి ఇప్పుడు నష్టనివారణ చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న సదరు అధికారి ఇటీవల కొంతమంది స్కూల్ యాజమాన్యాలను, బాధ్యులను పిలిపించుకుని ఒక ప్రత్యేక రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వినికిడి.

ఈ కిట్ల వ్యవహారంలో త్వరలోనే ఉన్నతాధికారుల నుండి ఎంక్వయిరీ వచ్చే అవకాశం ఉందని, ఆ విచారణలో ఎవరూ కూడా నోరు తెరవద్దని ఆయన కోరినట్లు సమాచారం. "నా పేరు మీద ఎలాంటి ముడుపులు ఎవరికీ అప్పజెప్పలేదని, అంతా సక్రమంగానే జరిగిందని ఎంక్వయిరీ ఆఫీసర్ల ముందు చెప్పాలి" అంటూ సదరు అధికారి స్కూల్ యాజమాన్యాల ప్రతినిధులను బతిమిలాడినట్లు జిల్లా విద్యాశాఖ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. తప్పు ఎక్కడ బయటపడుతుందో అనే భయంతోనే సదరు అధికారి ఇలాంటి రాయబారాలు, బతిమిలాటలకు తెరతీశారని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.

**ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్...**

ఈ అక్రమ కాంట్రాక్ట్ మరియు రహస్య సమావేశాల వ్యవహారం డీఈఓ ఆఫీసులోనే తీవ్ర దుమారం రేపింది. ఆఫీసులోని కొంతమంది సిబ్బంది కూడా ఈ నిర్ణయాలను వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చడమే కాకుండా, విచారణను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సదరు అధికారిపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు

## విద్యార్థుల ప్రగతికి తల్లిదండ్రుల సహకారం అవసరం

• పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం

ఉప్పునుంతల, జూలై 18 (జనంసాక్షి): ఉప్పునుంతల మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు-- ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నీలా శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, అభ్యాస స్థాయి, క్రమశిక్షణ, పాఠశాల అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించ డంతో పాటు ఇంటి వద్ద కూడా చదివేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి సమావేశాల ద్వారా తమ పిల్లల విద్యా ప్రగతిని నేరుగా తెలుసుకునే అవకాశం లభిస్తోందని, పాఠశాల అభివృద్ధికి మరియు ఉపాధ్యాయులు అందించే సూచనలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నీలా శ్రీధర్, ఉపాధ్యాయులు పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, మల్లారెడ్డి, లక్ష్మణ్, గోపి, రాజవర్ధన్ రెడ్డి, శ్యామల గౌరి, బిల్కిస్, కవిత, శ్రీలతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆదర్శం

**నాగర్‌కర్నూల్, జూలై 18 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో రెండో రోజు ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు.

**ప్లాస్టిక్ నిషేధం - పర్యావరణాన్ని కాపాడుదాం...**

అనే నినాదంతో గత రెండు రోజులుగా ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులను పూర్తిగా దూరంగా ఉంచి, తమ ఇళ్ల నుంచి తెచ్చుకున్న స్టీల్ ప్లేట్లు, గ్లాసులు మరియు ఇతర పాత్రలను ఉపయోగిస్తూ భోజనం, టీ తదితరాలను తీసుకుంటున్నారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి లు) కృష్ణయ్య, కృష్ణకుమార్, రాములు, జిల్లా సోషల్ ఫోరం కన్వీనర్ కృష్ణ మోహన్‌తో పాటు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శిక్షణ శిబిరానికి జిల్లా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఆందోళనను విరమించిన రైతులు



**రాజాపూర్, జూలై18(జనంసాక్షి):** గుండ్ల పొట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బిలాస్ రాయికా స్పాంజ్ ఐరన్ ముందు గత రెండు రోజులుగా ధర్నా చేస్తున్నా రైతులతో రాజాపూర్ తహసీల్దార్ రాధాకృష్ణ చర్చలు జరిపి ధర్నాను విరమింపజేశారు. జడ్చర్ల రూరల్ సీఐ మహేష్ కుమార్ శాంతి భద్రతల దృష్ట్యా సమస్యలు తలెత్త కుండా సంబంధిత అధికారులతో మీ సమస్యలు చెప్పుకోవాలని, రైతు సంఘం నాయకులకు సూచించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ధర్నాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు పంటనష్టానికి పరిహారం పెంచాలని కోరడంతో అది పరిశ్రమ యాజమాన్యానికి సంబంధించినదని అధికారులు తెలిపారు. స్థానిక ఎస్సై రాజాశేఖర్, కానిస్టేబుల్లు, మహిళా సిబ్బంది కూడా ఉన్నారు.

## నమోదులో ఉత్తమ ప్రదర్శన.. అభినందించిన కలెక్టర్

**ఊర్కొండ, జూలై 18,(జనంసాక్షి);** విద్యార్థుల నమోదు ప్రక్రియలో గణనీయమైన పురోగతిని సాధించిన ఊర్కొండ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ప్రత్యేకంగా అభినందించారు. నమోదు ప్రక్రియలో ఊర్కొండ మండలం సాధించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. వారి పనితీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలిన మండలాల అధికారులు కూడా ఊర్కొండ మండలమును ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని సూచించారు. విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని ఆదేశించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయండి

- ఉత్తమ పనితీరుకు నగదు బహుమతులు
- బీఎల్వోలు, బీఎల్ఏలకు మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు



**చిన్నంబావి, జూలై 18 (జనంసాక్షి):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్ణీత గడువులోగా వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామంలో శనివారం నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో బీఎల్వోలు, బీఎల్ఏలతో సమీక్ష నిర్వహించి గ్రామాల వారీగా పురోగతిని పరిశీలించారు. వెనుకబడిన గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియను వేగవంతం చేయాలని, వలస వెళ్లిన ఓటర్లను సంప్రదించి అర్హులైన ప్రతి ఒక్కరి నమోదును పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా ఉత్తమంగా పూర్తి చేసిన బీఎల్వోలు, బీఎల్ఏలకు తొలి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు నగదు ప్రోత్సాహకం అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, కృష్ణ ప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, పలు గ్రామాల సర్పంచులు, బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసిన సిపిఎం నాయకులు

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎండీ. జబ్బార్







**రేవల్లి, జూలై 18 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంలోని, చెన్నారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఆకస్మిక తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎండీ. జబ్బార్ మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వంటగది శిథిలావస్థలో ఉందని దాన్ని వెంటనే మరమ్మతు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన బియ్యం నాసిరకంగా ఉన్నాయి. ప్రభుత్వం ప్రతినెల సన్న బియ్యం ఇస్తున్నామని ప్రచారం చేస్తున్నారు కానీ ఆచరణలో మాత్రం రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్నారు ఇది సరైన పద్ధతి కాదని వారు ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాని హెచ్చరించారు.

తక్షణమే సన్న బియ్యం పాఠశాలలకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన వంట పని చేసే మహిళలకు బిల్లులు సరిపోవడం లేదన్నారు. విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం పది రూపాయల 65 పైసలు మాత్రమే ఇస్తున్నారు. కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెనూ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అల్పాహారం ఇస్తున్నామనీ చెబుతున్న అది క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా అమలులో లేదన్నారు. మండల కేంద్రంలో పాఠశాల ఉపాధ్యాయులకు మీటింగ్లు జరుపుకోవడానికి మీటింగ్ హాల్ మంజూరు చేయాలని, పాఠశాలలో లైబ్రరీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు గడ్డికోపుల మహేష్, కోడిగంటి రాజశేఖర్, శీను, రమేష్, భీముడు తదితర సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: డీఎస్పీ పల్లె శ్రీనివాస్




**ఉప్పునుంతల, జూలై 18 (జనంసాక్షి):** ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌ను శనివారం డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) పల్లె శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, నిర్వహణ విధానాన్ని పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వారి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల ఎస్ఐ పుట్ట మహేష్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ ఇంచార్జిగా రాజిరెడ్డి వద్దు

- గాంధీభవన్ ముందు మండల కాంగ్రెస్ లొల్లి లొల్లి



**శివ్వంపేట, జూలై 18 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసి ప్రతిపక్షంలో ఉన్న పార్టీని అధికారంలోకి తెస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి అవుల రాజిరెడ్డి పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గాంధీ భవన్ ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ తో అష్ట కష్టాలు పడి, నిరంతరం పోరాటాలు చేస్తూ మండల పార్టీని అభివృద్ధి పరచామని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కారు పార్టీలో నుండి వచ్చిన నాయకులకే ఇంచార్జి అవుల రాజిరెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని వారు మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రాజిరెడ్డి పోటీ చేస్తే గులాబీ పార్టీ అభ్యర్థికి ఓటేసిన ప్రస్తుత కాంగ్రెస్ నాయకులను వెంటేసుకొని తిరగడం ఎంతవరకు సమంజసమని సుదర్శన్ గౌడ్ ప్రశ్నించారు. ఈ విషయంలో అధిష్టానం పునరాలోచించి నర్సాపూర్ పార్టీ బలోపేతం కావాలంటే రాజిరెడ్డిని తొలగించి అతడి స్థానంలో వేరే వ్యక్తికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు.

## యువ సంగ్రామ సదస్సుకు భారీ ర్యాలీ

- రామచంద్రాపురం నుంచి యువతతో బయలుదేరిన ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రాపురం, జూలై 18(జనంసాక్షి):** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి శనివారం భారీ ర్యాలీ బయలుదేరింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్స్ వద్ద ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సుకు యువత పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు. భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల నుంచి యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని సరూర్‌నగర్‌కు తరలివెళ్లారు.

ర్యాలీలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, మాజీ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు బూన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉప్పునుంతలలో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం : వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న



**ఉప్పునుంతల,జూలై 18 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా అత్యంత కీలకమైనదని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల ప్రతి అర్హత కలిగిన విద్యార్థినికి వంద శాతం టీకాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఈ టీకా కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజారోగ్య విస్తరణ అధికారి మధు నాయక్, ప్రజారోగ్య నర్సు కవిత, మధ్యస్థ స్థాయి ఆరోగ్య సేవల ప్రదాతలు, ఆరోగ్య సహాయకులు, సహాయ నర్సు మిడ్‌వైఫ్‌లు, ఆశా కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

• మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మునిపల్లి, జూలై 18 (జనంసాక్షి): వర్షాకాలం ఉన్నందున కళాశాల, వసతి గృహం ఆవరణలో పారిశుధ్య పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గది నిర్వహణ, కంప్యూటర్ ల్యాబ్, టాయిలెట్స్, కళాశాల ప్రాంగణ పారిశుద్ధ్యం తదితర వాటి నిర్వాణపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పుణ్య శైలజ ద్వారా తెలుసుకున్నారు. కళాశాల విద్యార్థినిలు, టీచింగ్ స్టాఫ్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలకు మెరుగైన సాంకేతిక విద్యని అందించాలని సూచించారు. పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగువైపు రైతులు వెళ్లాలి



శివంపేట, జూలై 18 (జనంసాక్షి): ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు కురవడం లేదని కాబట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు వెళ్లాలని మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన శివ్వంపేట రైతు వేదిక లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ సూచనలను గమనిస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీరు అవసరమయ్యే కంది, పెసర, మినుము, జొన్న వంటి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, నీటి పొదుపు, నేలలో తేమ సంరక్షణ చర్యలు చేపట్టి వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తాజా సాంకేతిక, వాతావరణ ఆధారిత సలహాలతో సాగు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి



నిజాంపేట, జూలై 18 (జనంసాక్షి): ప్రత్యామ్నాయ పంటల పై రైతులు మొగ్గు చూపాలని అధికారులు రైతులకు సూచించారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో శనివారం రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . స్వల్పకాల పంటలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మొక్క జొన్న, ఇతర పంటలపై అవగాహన కల్పించారు. ఎలినో ప్రభావం వల్ల ఈ వర్ష కాలం వర్షాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి, ఏ ఈ ఓ శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

• మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

చిన్నశంకరంపేట, జూలై 18(జనంసాక్షి): జిల్లాలో రైతులందరూ సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేసి సమృద్ధిగా ఆదాయం గడించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడించారు. చిన్నశంకరంపేట మండలం, సూరారం గ్రామంలో రైతులు శ్రీ సత్యనారాయణ, రాజు, జగదీశ్ గార్ల 3 సంవత్సరాలు నిండిన ఆయిల్ పామ్ తోటను సందర్శించి తొలిసారిగా వచ్చిన ఆయిల్‌పామ్ పంటకోతను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో 2023-24 నుండి ఇప్పటివరకు 1857 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని 2026-27సంవత్సరానికి జిల్లాకు 2500 ఎకరాల లక్ష్యం నిర్దేశించుకోవడంతో ఇప్పటివరకు 693 ఎకరాలలో రైతులు భూమి సిద్ధం చేసుకోగా, అందులో 354 ఎకరాలలో తోటలు స్థాపించడం జరిగిందని వెల్లడించారు.రైతులందరూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించాలని, వాటిలో ఆయిల్ పామ్ ఒకటని తెలిపారు. దేశంలో ఏ పంటకు లేనివిధంగా ఆయిల్ పామ్ సాగు కొరకు చట్టం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. మొక్కలపై రాయితీతోపాటు, 4 సంవత్సరాల పాటు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును నేరుగా రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్నారుఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై రాయితీలి సదుపాయం కల్పిస్తారని చెప్పారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 4 సంవత్సరాల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వస్తుందని . ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ.23,852/-ఉండగా. సంవత్సరానికి ఎకరానికి రూ.2,38,520/- ఆదాయం, ఖర్చులు పోను రూ.2,00,000/- వరకు నికర ఆదాయం పొందవచ్చు. అని సుదీర్ఘంగా వివరించారు. ఒక ఎకరా వరికి పట్టే నీటితో 5 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయవచ్చు. అని తెలిపారు. ఈ పంటకు మధ్యవర్తులు ఉండకుండా సంబంధిత కంపెనీ నేరుగా కొనుగోలు చేస్తుందని దొంగలు, కోతుల బెడద లేని పంట అని వెల్లడించారు.



రైతులు ముందుకు రావాలని కోరారు.. మొదటి 4 సంవత్సరాలు పంటరాని సమయంలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చు అని వెల్లడించారు. 5 సంవత్సరాల తర్వాత కోకో, వక్క వంటి నీడను తట్టుకునే పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ ప్రతాప్ సింగ్ చిన్న శంకరంపేటవ్యవసాయదికారి లక్ష్మీ ప్రసన్న, ఉద్యాన, వ్యవసాయ విస్తరణ అధికారులు, వీ/o లివ్ పామ్ రిసోర్సెస్ ప్రై.లి కంపెనీ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు నా ప్రోత్సహం తప్పక వుంటుంది

మెదక్ బ్యూరో, జూలై 18 (జనంసాక్షి): క్రీడాకారులకు ఎప్పుడునా ప్రోత్సహం ఎప్పటికి వుంటుందని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు భూపతి రాజ్ తెలిపారు. క్రీడాకారులు ఎప్పుడు మా ఇంటికీ వచ్చిన తప్పకుండ సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. శనివారం రోజున మెదక్ పట్టణ ములోని ఇందిర గాంధీ స్టేడియంలో నాలుగవ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాయ్స్ అండ్ గర్ల్స్ అథ్లెటిక్ పోటీలను మెదక్ సాయి స్టేడియంలో ప్రారంభించ దం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కానుగు రాధిక గారు విచ్చేసి క్రీడల యొక్క జ్యోతి ప్రజ్వలన గావించారు. విశిష్ట అతిథి మాజీ నెహ్రూ యువ కేంద్ర జాతీయ మాజీ ఉపాధ్యక్షులు పేరాల చంద్రశేఖర్ రావు జెండా ఊపి అథ్లెటిక్ పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథి రాధిక మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు అధికారుల సహకారం తీసుకుని ఇక్కడ అన్ని వసతులు క్రీడాకారులకు ఉండేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. విశిష్ట అతిథి మాట్లాడుతూ స్టేడియం యొక్క పురోభివృద్ధిలో భాగం పంచుకుంటానని దీనికి సంబంధించినటు వంటి అకాడమీ ఏర్పాటు మరియు మరమ్మత్తులు విషయంలో తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని పై అధికారులతో ఖేలో ఇండియా నిధుల నుండి కూడా అవకాశాలు ఉన్నందున ఖచ్చితంగా ఈ స్టేడియం అభివృద్ధికి మరియు మరమ్మతులకు ఎంపీ గారితో మాట్లాడి బడ్జెట్ శాంక్షన్ వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. మెదక్ డిస్ట్రిక్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు అర్చార్తి వెంకటరమణ మరియు కార్యదర్శి మధుసూదన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ వసతులు సమకూర్చడంలో సహాయ సహకారాలు కావాలని ముఖ్యంగా స్టేడియం లో సింథటిక్ ట్రాక్ ప్యాచెస్ మరమ్మత్తు డ్రైనేజీ సిస్టం మెరుగుపరచాలని వసతులు పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్



ప్రధాన కార్యదర్శి పార్థసారథి మెదక్ స్థానిక కౌన్సిలర్లు గంగాధర్ రాగిఅశోక్ పిటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా టిటి అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె ప్రభ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత సిటిజన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు కొండల్ రెడ్డి మరియు పి డి ఆనందం మాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యేన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి బోస్, సుజాత, శ్వేత,రమేష్, రవి,వినోద్ తదితర వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షకులు వివిధజిల్లాల నుంచి విచ్చేసి నటువంటి ఇంచార్జి పాల్గొన్నారు.

## వీరాపూర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా చుక్క హరీష్



బెజ్జంకి, జూలై 18,(జనంసాక్షి): మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా వీరాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా శనివారం చుక్క హరీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రావుల సందీప్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి,మిట్టపల్లి చెన్నారెడ్డి, గుండారం గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్,తాళ్లపల్లి తిరుపతి గౌడ్,చుక్క సమీకృత్,చిలుముల మల్లేశం,చిలుముల ప్రశాంత్,చిలుముల రాహుల్,పంది వంశీ,చిలుముల రవితో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కవి, గాయకుడు ముత్తిగల్ల దేవిడ్‌కు ఘన సన్మానం

• తెలుగు తేజం అవార్డుకు ఎంపికైన దేవిడ్‌కు అభినందనలు



తూప్రాన్, జూలై 18.(జనంసాక్షి): తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతారాజుపల్లి గ్రామానికి చెందిన కవి, రచయిత, గాయకుడు ముత్తిగల్ల దేవిడ్ ప్రతిష్ఠాత్మక "తెలుగు తేజం" అవార్డుకు ఎంపికైన సందర్భంగా తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ జానకిరామ్ , సెక్రటరీ జనరల్ లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, ట్రెజరర్ లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, లయన్ కొక్కొండ చంద్రశేఖర్ రెడ్డి, లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ డాక్టర్ అప్సర్ , లయన్ భాస్కర్ రెడ్డి, లయన్ దేవత సాయికిరణ్, లయన్ కుమ్మరి రమేష్ తదితరులు దేవిడ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణకు ముత్తిగల్ల దేవిడ్ అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా -- శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రదానం చేసే "తెలుగు తేజం" అవార్డుకు ఆయన ఎంపిక కావడం తూప్రాన్ ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. చిన్ననాటి నుంచే తెలుగు భాషపై మక్కువ పెంచుకున్న ముత్తిగల్ల దేవిడ్ కవితలు, పద్యాలు, గేయాలు, జానపద గీతాలు రచిస్తూ, ఆలపిస్తూ సాహిత్యరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.దేవిడ్‌కు "తెలుగు తేజం" అవార్డు లభించడం పట్ల భాషాభిమానులు, సాహితీవేత్తలు, కళాకారులు, ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సోనమ్ వాంగ్‌చుక్ ప్రాణాలను కేంద్ర ప్రభుత్వం కాపాడాలి

- **నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**గద్వాల నడిగడ్డ, జులై 18(జనంసాక్షి);** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు,పేపర్ లీకేజీ ఘటనలు విద్యా వ్యవస్థపై తీవ్ర అనుమానాలను కలిగించాయనీ, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 21 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించడం ఆందోళనకరమైన విషయం అని పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య అన్నారు. ఇప్పటికే ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని ,ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే ప్రతి పౌరుడి హక్కును ప్రభుత్వం గౌరవించాలనీ, సమస్యలను అణచివేయడం కాకుండా, చర్చల ద్వారా పరిష్కరించే దిశగా ముందుకు రావాలనీ, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి. అలాగే సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆయనతో చర్చలు జరిపి, అవసరమైన వైద్య సహాయం అందించి, ఆయన ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలనీ దానయ్య డిమాండ్ చేశారు.

# తిమ్మాజిపేటలో కేజీబీవీపీ పాఠశాలలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- **ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మొక్తాల శంతన్**



**నాగర్‌కర్నూల్, జూలై 18 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై తక్షణమే పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ రమేష్ కి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శాంతన్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మాజిపేట కస్తూర్బా బాలికా విద్యాలయములో చోటుచేసుకుంటున్న పరిణామాలు, ఎ.ఎన్.యం. వారి యొక్క నైట్ డ్యూటీలో విద్యార్థినులతో తలకు నూనె పెట్టించుకొని మసాజ్ చేయించుకోవడము, రాత్రి వేళల్లో విద్యార్థినులతో చపాతీలు చేయించుకోవడము చూసిన కొందరు విద్యార్థినులు అప్పటి పాఠశాల ప్రత్యేక అధికారికి సమాచారము ఇవ్వడముతో సి.సి. పుటేజ్ వివరాలతో దాదాపు 2 నెలల క్రితమే తమరికి ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారము. ఇంతవరకు చర్యలు తీసుకోలేదు, ఈ నెల 9వ తేదీన పాఠశాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారు 14 సం॥రాల లోపు విద్యార్థినులకు నూ౦ (ౡబఝఖఅ ౹ఖజూఅశ్రీశ్రీశీఝఖజఅతీశబం ఝఎఎఅఅవ వేసిన కార్యక్రమములో ఎ.ఎన్.యం. పాల్గొనలేదని సమాచారము ఉందని అన్నారు. వంట మనుషులు, అటెండర్ పాఠశాలలోని విద్యార్థినులకు పంచాల్సిన గుడ్లను, పండ్లను మరియు నాన్వెజ్ చికెన్ మరియు మటన్ ను టిఫిన్ బాక్సులు, కవర్లలో పెట్టుకొని తీసుకువెళ్తున్నట్లు అప్పటి పాఠశాల ప్రత్యేక అధికారిణి సి.సి. పుటేజ్ వివరాలతో దాదాపు 2 నెలల క్రితమే తమరికి ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారము. ఇంతవరకు చర్యలు తీసుకోలేదు కె. కవిత, కంప్యూటర్ ఇన్స్టక్టర్ విద్యార్థినులకు ఎలాంటి కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించకుండా విద్యార్థినులకు ఆన్లైన్ ద్వారా బట్టలు, వాచీలు ఇతర వస్తువులు బుక్ చేసి తెప్పించి అధిక ధరలకు అమ్ముచున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. అదే విధముగా కొన్ని రోజుల క్రితము ఆర్.జె.డి. పాఠశాలను సందర్శించిన సందర్భములో పాఠశాలలో మీటింగ్ పెట్టి విద్యార్థులకు విషయాలు చెప్పుకుంటూ జిల్లాలో వనిచేసిన ఒక అధికారి తప్పు చేయడము వల్ల అతనిని జిల్లా నుండి పంపివేయించడము జరిగింది అని చెప్పిన మాటలన్నింటిని తన మొబైల్లో లో రికార్డింగు చేసి స్టాఫ్ గ్రూప్ పెట్టి ఆ అధికారికి పంపించడము జరిగినది. ఇట్టి విషయాలన్ని ఆర్. జె.డి. దృష్టిలో, డి.ఇ.ఒ. దృష్టిలో ఉన్నా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఈ నెల 3వ తేదీన కుమ్మెర గ్రామానికి చెందిన విద్యార్థినులను పాఠశాలలోని సిబ్బంది ఇబ్బంది పెట్టడం వలన అర్థరాత్రి ప్రహరీగోడ దూకి బస్టాండుకు చేరుకొని బస్సు ఎక్కి ఉదయము 6 గంటల వరకు నాగర్ కర్నూల్ కి చేరుకున్నారు. నాగర్ కర్నూల్ బస్టాండులో తెలిసిన వారు వారి తల్లిదండ్రులకు సమాచారము ఇవ్వడముతో వారు నాగర్ కర్నూల్ బస్టాండుకు వచ్చి తమ పిల్లలను ఇంటికి తీసుకొని వెళ్ళి మా పిల్లలు ఇంటికి వచ్చినారని పాఠశాలకు సమాచారము ఇచ్చే అంత వరకు కూడా ఆ రోజు డ్యూటీలో ఉన్న నైట్ వాచఉమెన్ కి గాని, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కి కూడా విషయము తెలియదు. ఇట్టి విషయము మీ దృష్టిలో ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఆ రోజు పాఠశాలలో మాథ్స్ టీచర్ ఒక్కరే డ్యూటీలో ఉన్నట్లు సమాచారము. ఇట్టి విషయము తెలిసిన డి.ఇ.ఒ. యం.ఇ.ఒ. ఆఫీసు నుండి తిమ్మాజిపేట ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ నిరంజన్ ని పంపించి నివేదిక తెప్పించుకున్నప్పటికి ఇంతవరకు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత వారం కిందట తిమ్మజీపేట మండలం కొడుపర్తి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్తినులను పిఈటీ విపరీతంగా కొట్టడం జరిగింది. తల్లి బోనఫైడ్ తీసుకువెళ్లి తిమ్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంటున్నటు సమాచారం. కావున ఇట్టి పి.ఈ.టీ పై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోగలరు. ఈ యొక్క విషయాలపై సమస్యలపై తక్షణమే స్పందించకపోతే ఏబీవీపీ పెద్దదైన ఆంద్రానాస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, వంశీ, శివ, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై ముందస్తు చర్యలు

- **నిర్ధారణతో ప్రాణాలను కాపాడవచ్చు**
- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి, జూలై 18(జనంసాక్షి):**
జిల్లాలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి, అనుమానితులకు సకాలంలో వైద్య పరీక్షలు, చికిత్స అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, యునో బ్రెస్ట్ ఫౌండేషన్, గ్రాన్యూల్స్ ఇండియా సంస్థల సమన్వయంతో రొమ్ము క్యాన్సర్ గుర్తింపు, ముందస్తు నిర్ధారణ కార్యక్రమాల అమలుపై వీడియో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు గ్రామస్థాయిలో స్క్రీనింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనుమానిత కేసులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించే విధానాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు.జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థతో పాటు సంబంధిత అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంత మహిళలకు రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది మహిళలు స్క్రీనింగ్ కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, స్క్రీనింగ్ శిబిరాల నిర్వహణలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, యునో బ్రెస్ట్ ఫౌండేషన్, గ్రాన్యూల్స్ ఇండియా సంస్థలకు అధికారులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ లలితా దేవి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ లో నూతన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్‌కర్నూల్, జూలై 18 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వెనుక ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్. అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆర్డీవో అర్చనతో కలిసి స్థలాన్ని సందర్శించిన కలెక్టర్. భూమి విస్తీర్ణం, సరిహద్దులు, రహదారి అనుసంధానం, ప్రజలకు రాకపోకల సౌలభ్యంపై సమీక్ష. భవిష్యత్ విస్తరణ అవకాశాలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చ. స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపాలని నాగర్‌కర్నూల్ తహసిల్దార్‌కు ఆదేశించారు. సాంకేతిక అనుమతులు, భూమి రికార్డులు, పరిపాలనా ప్రక్రియలు జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక సౌకర్యాలతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నిర్మించాలని కలెక్టర్ ఆదేశం. ప్రత్యేక భవనం ఏర్పాటుతో రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగవంతం, పారదర్శకంగా అందనున్నట్లు కలెక్టర్ వెల్లడి. ప్రజలకు ఒకే చోట అన్ని రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు.

# నీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ గూర్చి విద్యార్థులకు అవగాహన




**మద్దూరు, జూలై 18 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా మద్దూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల్ శక్తి అభియాన్ – జన భాగిదారి కార్యక్రమంలో భాగంగా, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పురపాలక సంఘం కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థులకు నీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్), పర్యావరణ పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పిస్తూ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, ఉపాధ్యాయులు బాలాజీ, యశ్వంత్, వెంకటయ్య, ఆంజనేయులు నవీన్ విద్యార్థులను ప్రోత్సహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి, జవాన్ కేశవులు, బ్రహ్మ పురపాలక సంఘం సిబ్బంది పాల్గొని విద్యార్థులకు నీటి సంరక్షణ యొక్క ప్రాముఖ్యత, వర్షపు నీటి సేకరణ వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పోటీ పరీక్షల్లో పాల్గొని నీటి సంరక్షణపై తమ అవగాహనను పెంపొందించుకున్నారు. అధికారులు ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని ఒడిసి పట్టి భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాలని పిలుపునిచ్చారు.

# విలేకరులపై దాడి దారుణం.. ప్రజాస్వామ్యంపై దాడే..

**నారాయణపేట, జులై18 (జనంసాక్షి):** కృష్ణా నది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాను వార్తా సేకరణ కోసం కవర్ చేయడానికి వెళ్లిన నమస్తే తెలంగాణ మాగనూరు విలేకరి రాముతో పాటు ఫోటోగ్రాఫర్ తహెర్ పై జరిగిన దాడి అత్యంత దుర్మార్గమైన చర్య... వార్తా సేకరణలో ఉన్న పాత్రికేయులపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్లేనని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143)ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు వారధినవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్‌కుమార్ గౌడ్, టెంజు జిల్లా అధ్యక్షులు అవుటి రాజేశేఖర్‌లు ప్రకటించారు.శనివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు.ప్రజా సమస్యలు, అక్రమాలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. తమ విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులను అడ్డుకోవడం, బెదిరించడం, దాడి చేయడం ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు.ఈ ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి, దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలి. అలాగే పాత్రికేయుల భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు వ్యవసాయంపై ప్రత్యక్ష అవగాహన

**మక్తల్, జూలై 18 (జనంసాక్షి):**
అక్షర హై స్కూల్‌లో శనివారం రోజు విద్యార్థుల కోసం వ్యవసాయ క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతులతో కలిసి వరి నాట్లు వేసి, వ్యవసాయ పనులను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వరి సాగు విధానాలు, నాట్లు వేయు పద్ధతి, నీటి నిర్వహణ, రైతులు ఎదుర్కొనే సవాళ్లు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే.రమేష్ మాట్లాడుతూ పుస్తకాలలో చదివే విషయాలను ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా విద్యార్థుల్లో జీవిత నైపుణ్యాలు, పరిశీలనా దృష్టి, రైతుల పట్ల గౌరవ భావం పెంపొందుతుందిని తెలిపారు.

ఈ అనుభవాత్మక అభ్యాసం ద్వారా విద్యార్థుల్లో రైతుల శ్రమ పట్ల గౌరవం, వ్యవసాయం పట్ల అవగాహన, ప్రకృతితో అనుబంధం మరియు ఆహారం వెనుక ఉన్న కష్టాన్ని అర్థం చేసుకునే అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎల్-3 హౌసింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించాలని హౌసింగ్ ఎండీకి వినతి

• ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, జూలై 18 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని సచివాలయంలో హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఎల్-3 హౌసింగ్ బిల్లుల విడుదలలో నెలకొన్న సమస్యలను హౌసింగ్ ఎండీ దృష్టికి తీసుకెళ్లి, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరితగతిన విడుదల చేసి, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. వినతిని స్వీకరించిన హౌసింగ్ ఎండీ గౌతమ్ సమస్యను సానుకూలంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం అయ్యే వరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## వరి వద్దు... ఆరుతడి పంటలే ముద్దు.



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 18 (జనంసాక్షి):** వానకాలంలో వరికి బదులు ఆరుతడి పంటలను సాగుచేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ అన్నారు. నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో శనివారం ఈశ్వర్ మందిర్ వద్ద జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ రైతులతో సమావేశమై మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాలు ఆశించినంత స్థాయిలో పడలేదని, మునుముందు కూడ లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, వ్యవసాయ బోర్ల కింద వరికి బదులు ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. జొన్న, రాగులు, సజ్జలు, వేరుశెనగ, పొద్దు తిరుగుడు, నువ్వులు, కుసుమలు సాగు చేసుకోవాలి అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి దినకర్, ఏఈఓ అనిల్ కుమార్, ఉపసర్పంచ్ లక్ష్మప్ప, సిద్ధప్ప, చంద్రకాంత్, మాణిక్యప్ప,చిన్నయ్య, శంకరప్ప, బస్వరాజు, రైతులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి

• జిల్లా పౌర సరఫరాల అధికారి వి. బాలరాజు



**నారాయణపేట జిల్లా బ్యూరో జూలై 18(జనంసాక్షి):** జిల్లాలోని అన్ని రేషన్ కార్డుదారులు తమ రేషన్ కార్డులకు సంబంధించి ఈ-కేవైసీ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ వి. బాలరాజు తెలిపారు.రేషన్ కార్డులో నమోదైన ప్రతి సభ్యుడు తప్పనిసరిగా సమీపంలోని చౌకధరల దుకాణానికి వెళ్లి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయని సభ్యులకు భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రేషన్ సేవల కొనసాగింపులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు లేదా ఇతర కారణాల వల్ల స్వయంగా చౌకధరల దుకాణానికి హాజరు కాలేని వారి వివరాలను సంబంధిత చౌకధరల దుకాణ డీలర్‌కు ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. అలాంటి అర్హుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతుందని తెలిపారు.జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ సేవలను నిరంతరాయంగా పొందాలని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ వి. బాలరాజు విజ్ఞప్తి చేశారు.

## భూరీ సర్వే పై అవగాహన సదస్సు

**మల్దకల్, జూలై 18(జనంసాక్షి):** మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శనివారం భూముల రి సర్వే పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తహసిల్దార్ ఝాన్సీరాణి హాజరై సర్వే గురించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భూముల రి సర్వే లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో రి సర్వే మల్దకల్ మండలంలోని ఏడు గ్రామాలను ఎంపిక చేసి ముందస్తుగా ఆయా గ్రామాలలో రి సర్వే నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు.సద్దలోనిపల్లి గ్రామంలో రి సర్వే చేస్తామని అన్నారు.దీని ముఖ్య ఉద్దేశం గ్రామ కంఠం గ్రామ శివారు గ్రామంలోని రోడ్లు పట్టా భూములు ప్రభుత్వ భూములు తదితర వాటిని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కరీంసర్పంచు,జిపిఓ శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి రేణుక,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈనెల 21వరకుగ్రామాలలో సదస్సులు ఉల్లిగపల్లి,శేషంపల్లి గ్రామాలలో జరుగుతాయి.

## రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ క్షేత్రస్థాయి పర్యటన



**మద్దూరు, జూలై 18 (జనంసాక్షి):** రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త ఈటెల సత్యనారాయణ మద్దూర్ మండలం, దోరేపల్లి గ్రామంలోని వివిధ రకాల పంటలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఈటెల సత్యనారాయణ మొదటగా వరి నారుమడి ఎర్రబడడం గమనించి కార్బెండజిమ్ ం మాంకోజెబ్‌లను 2.5 gram గ్రామ్స్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పత్తి పంటలో పచ్చ దోమ నివారణకు ఒక ఎకరానికి 10 నుంచి 15 పసుపు లేదా నీలిరంగు జిగురు అట్టలు అమర్చుకోవాలని సూచించారు. దీనితోపాటు అజాడిరక్టిన్ (1500పిపిఎం) 5 మిల్లీలీటర్స్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పచ్చ దోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఏసెఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ 2 గ్రామ్స్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే జొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.4 మిల్లీలీటర్ కి ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సత్యనారాయణ తో పాటు కే. స్వప్న శాస్త్రవేత్త ఏ ఆర్ ఎస్ తాండూర్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత పాల్గొన్నారు.

## ఫోర్జరీ అక్రమ కబ్జా కేసులో అరెస్ట్

**మల్దకల్,జూలై 18 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఎల్కూరు గ్రామం లోని ఒక విలువైన రోడ్డు కార్నర్ ఓపెన్ ప్లాట్‌ను అక్రమంగా కబ్జా చేయడానికి నకిలీ దస్తావేజులు సృష్టించి,ఫోర్జరీకి పాల్పడిన కేసులో ప్రధాన ముద్దాయి కె.విజయ్ (A-1)ను మల్దకల్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో ఫోర్జరీకి సూత్రధారి అయిన మరో ముద్దాయి దేవర్ల తిమ్మప్ప ఏ2ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.?కేసు వివరాలు:ముద్దాయి దేవర్ల తిమ్మప్ప ఏ-2 ఒక ప్లాన్ ప్రకారం అసలు భూయజమానిని తప్పుదోవ పట్టించి,రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1437/2024 లో కావాలనే చతుర్దిశలనుమార్చి ఫోర్జరీకి పాల్పడ్డాడు.ఈ తప్పుడు సరిహద్దుల డాక్యుమెంట్‌ను కొనుగోలు చేసినట్లు చూపిస్తూ,ముద్దాయి కె.విజయ్ (A-1) సివిల్ కోర్టు నుండి తప్పుడు సమాచారంతో స్టే ఆర్డర్ ఇంజంక్షన్ పొందాడు.ఆ కోర్టు ఆర్డర్ చాటున బాధితుడు తెలుగు నర్సింహులు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి, పనులను అడ్డుకుంటూ తీవ్రంగా బెదిరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు లోతైన దర్యాప్తు చేపట్టిన మల్దకల్ పోలీసులు, రెవెన్యూ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డుల ద్వారా ఈ పక్కా ఫోర్జరీని గుర్తించారు.దీనితో కేసులో ఫోర్జరీ సెక్షన్లను338, 336(3), 340, 329(3), 318(4) తీ/ష 3(5) బిఎన్ఎస్,చేర్చి, ముద్దాయి కె.విజయ్ (A-1) శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.పరారీలో ఉన్న దేవర్ల తిమ్మప్ప (A-2) కోసం పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేశారు.

## నేడే సాగు నీటి సమస్య సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం

**గద్వాల నడిగడ్డ, జులై 18(జనంసాక్షి);** నడిగడ్డ ప్రాంతంలోని సాగునీటి పరిష్కారానికి ఈ నెల 19 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ ఏర్పాటు చేస్తున్నట్లు అలంపూర్ తాలూకా జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అలంపూరు తాలుక జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో వివిధ మండలాల్లో అనేక గ్రామాల రైతులతో మాట్లాడి కరపత్రాలు పంపిణి చేశారు.నడిగడ్డ సాగు నీటి పరిష్కరానికి తుంగభద్ర ఎడమ కాలువను తెలంగాణ లోకి పొడిగించి గద్వాల జిల్లాకు నీరివ్వాలనీ, ఆర్డీఎస్ ఆనకట్టను సుంకేసుల ప్రాజెక్టు లాగా ఆధునీకరించి తెలంగాణ నీటి హక్కులను కాపాడాలనీ, అసంతృప్తిగా ఉన్న తుమ్మిళ్ల లిఫ్టు రెండవ పైప్లైన్ పనిని అత్యవసరంగా పూర్తిచేయాలని, జిల్లాలోని అన్ని ఎత్తిపోతల పథకాల ప్రధాన కాలువలకు లైనింగ్ చేసి రైతులకు వ్యయ ప్రయాసలు లేకుండా ప్రభుత్వమే పొలాలకు నీరివ్వాలనీ జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వై. రామ్ మోహన్,ధరణి హనుమంతు, తుమ్మలపల్లె గోపాల్ రెడ్డి, ప్రకాష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థలో ప్రత్యేక లోక్ అదాలత్




**గద్వాల నడిగడ్డ, జులై 18(జనంసాక్షి);**
జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారము నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881 కు సంబంధించిన కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడింది.ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో మొత్తం 10 కేసులు విచారణకు తీసుకోగా,వాటిలో 10 కేసులు పరస్పర రాజీ ద్వారా పూర్తిగా పరిష్కరించబడ్డాయి. ఈ కేసుల ద్వారా మొత్తం రూ. 7,22,976/- రాజీ మొత్తంగా నిర్ణయించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎ. నాగరాజు పాల్గొని, రాజీ ద్వారా వివాదాల పరిష్కారం వేగవంతంగా, తక్కువ ఖర్చుతో జరిగి, పక్షాల మధ్య సుహృద్భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ప్రజలు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకొని తమ వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణలో న్యాయవాదులు, సంబంధిత పక్షాలు చురుకుగా పాల్గొని కేసుల పరిష్కారానికి సహకరించారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఊర్కొండ, జూలై 18, (జనంసాక్షి);** గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉర్కొండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు.మండలంలోని ఊర్కొండపేట లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. స్థానిక సర్పంచ్ అబ్దుల్ రషీద్‌తో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు,మహిళా సమాఖ్య భవన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలు పటిష్టంగా ఉండాలని సూచించారు. పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్మాణంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, సిబ్బంది సంజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో పల్లెలు అభివృద్ధి..



**మహమ్మదాబాద్, జులై18 (జనంసాక్షి):** వెంకటరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరోసారి చేయూతనందించారు. సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ అన్నారు. మహమ్మదాబాద్ మండలంలోని వెంకటరెడ్డి పల్లి గ్రామానికి ఇప్పటికే రూ.10 లక్షలతో సీసీ రోడ్లు నిర్మింపజేసిన ఆయన, తాజాగా మరో రూ.10లక్షలను ఎంపీ నిధుల నుంచి మంజూరు చేశారు. ఈ నిధులతో గ్రామంలో కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం నాడు శ్రీకారం చుట్టారు.బీజేపీ మద్దతుతో సర్పంచ్‌గా ఎన్నికైన మిట్ట పరమేశ్వర్ రెడ్డి గ్రామ అవసరాలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి అదనపు నిధులు కేటాయించారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ, మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. కొత్త రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందనశేఖర్, బీజేపీ కార్యవర్గ సభ్యుడు పుల్లమ్మ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి రాములు,మాసగారి శేఖర్‌రెడ్డి,గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు,గ్రామస్థులు.

# కారణాలు కాదు... ఫలితాలు కావాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచాలి
- విద్యాశాఖ అధికారులతో హేమంత కేశవ్ పాటిల్ సుదీర్ఘ సమీక్ష



నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 18 (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచడంతో పాటు విద్యా నాణ్యత మెరుగుపర్చడం ప్రతి ఉపాధ్యాయుడు, విద్యాశాఖ అధికారి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. కారణాలు చెప్పడం కాదు, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంచేలా విద్యార్థుల నమోదు పెంచాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ఐదేళ్లు నిండిన ప్రతి చిన్నారిని ప్రీ-ప్రైమరీలో చేర్పించాలని, ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపర చాలని ఆదేశించారు. అనుమతి లేకుండా గైర్హాజరు, విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కేజీబీవీల్లో బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్యార్థుల నమోదు పెంచిన పాఠశాలలను అభినందిస్తూ, మిగతా మండలాలు వాటిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, నూరుద్దీన్, టెక్ట్స్ బుక్ మేనేజర్ నరసింహులు, విద్యాశాఖ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీలకు స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుల గడువు జూలై 31 వరకు పొడిగింపు

- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ బాషా



గద్వాల నడిగడ్డ, జులై 18(జనంసాక్షి); తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న క్రైస్తవ మైనారిటీ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల సమర్పణ గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకాల కింద కుట్టు మిషన్లు,చిరు వ్యాపారాల ఏర్పాటు, ఈ-బైక్‌లు,ఈ-స్కూటీలు, మోటార్ బైక్‌లు పొందేందుకు అర్హులైన క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.పథకాల అర్హతలు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం తదితర వివరాల కోసం జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం,రూమ్ నెం. ఎఫ్-8, ఐడీఓసీ కాంప్లెక్స్, జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా సూచించారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం ఉండాలి

- ప్రత్యామ్నాయ పంటల సాగుతో నష్టాలు తగ్గించుకోవాలి



లింగాల, జులై 18 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లాలో లింగాల మండల పరిధిలోని మగ్దంపూర్ గ్రామంలో రైతులకు అవగాహన , సూరాపూర్ గ్రామం లో కంది విత్తన శుద్ధి ప్రదర్శన వానాకాలం-2026 అత్యవసర ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలో భాగంగా మగ్దంపూర్ గ్రామంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం వల్ల , తక్కువ వర్షపాతం పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అనిల్ మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు కంది, మినుము, ఉలవలు, అలసంద, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరమయ్యే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బోరు నీటి సౌకర్యం ఉన్న రైతులు వరి సాగుకు బదులుగా కూరగాయల సాగు చేపట్టాలని, ధృవీకరించిన విత్తనాలు వినియోగించి వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని కోరారు.అనంతరం మగ్దంపూర్‌లో మల్బరీ, కొబ్బరి, అవకాడో తోటలను పరిశీలించిన అధికారులు, రైజోబియం కల్చర్‌తో సూరాపూర్ గ్రామం లో రంగినేని రాజశేఖర్ రావు రైతు పొలంలో కంది విత్తన శుద్ధి చేసి విత్తే విధానాన్ని రైతులకు ప్రదర్శించారు. విత్తన శుద్ధి ద్వారా పంట ప్రారంభ దశలో వచ్చే తెగుళ్లను నివారించి మెరుగైన దిగుబడి సాధించవచ్చని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, సోముల, శేవ్య నాయక్ గ్రామ రైతులు, యువకులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగేలా ఎంఈవోలు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలి

- ప్రీ-ప్రైమరీ విద్యను మరింత పటిష్టం చేయాలి
- కేజీబీవీల్లో నాణ్యమైన విద్య,మెరుగైన వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నడిగడ్డ,జులై 18(జనంసాక్షి); జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగేలా విద్యా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. తరగతుల వారీగా చేరికలు తగ్గిన పాఠశాలలను ఎంఈవోలు క్షేత్రస్థాయిలో సమీక్షించి, కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించి విద్యార్థుల నమోదును పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్య, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అల్పాహారం అమలవుతుండడమే కాక సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్న విషయాన్ని వివరిస్తూ విద్యార్థులను చేర్పించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదును ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు నమోదైన విద్యార్థుల వివరాలను వెంటనే యు డైస్ పోర్టల్‌లో నమోదు పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేసి ప్రతి కేంద్రంలో కనీసం 25 మంది చిన్నారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, లక్ష్యం సాధించని అధికారులపై చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులకు బోనఫైడ్, టీసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను విద్యాశాఖ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, బోధన,హాజరు,మౌలిక సదుపాయాల పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. కాంప్లెక్స్ హెచ్.యం, ఎంఈవోల క్షేత్రస్థాయి పాఠశాల సందర్శనల వివరాలను ప్రతి నెల 15వ తేదీలోగా తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. అపార్ నమోదు పెరగాలని, ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలకు రెన్యువల్, కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు సహకరించాలన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీని వేగవంతం చేయాలన్నారు.కేజీబీవీ కోఆర్డినేటర్లు ప్రతి నెల 12 కేజీబీవీలను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ పూర్తైన కేజీబీవీల్లో ప్రవేశ ద్వారం వద్ద 'అడ్మిషన్స్ క్లోజ్డ్' బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్,జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి, అన్ని మండలాల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతోనే ప్రస్థానం.. ప్రజాసేవే లక్ష్యం: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి

- తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర స్థాయి బాధ్యతల వరకు



కల్వకుర్తి,జులై 18,(జనంసాక్షి): తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల మధ్య తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి. నాగర్‌కర్నూల్ జిల్లా,వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ఆయన ఉద్యమ స్ఫూర్తితో రాజకీయ ల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. 2023లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ పదవిలో ఐదేళ్లపాటు కొనసాగనున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆహార హక్కు అమలే ప్రధాన ధ్యేయంపుడ్ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు,అంగన్‌వాడీ కేంద్రాలు,వసతి గృహాలను సందర్శిస్తూ విద్యార్థులకు నాణ్యమైన,పౌష్టికాహారం అందుతున్నదా లేదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు మెనూ ప్రకారం భోజనం అందించాలని,లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశిస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

**ప్రజల మధ్యే నాయకత్వం...**

పదవికే పరిమితం కాకుండా ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను నేరుగా తెలుసుకోవడం గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకత. "బస్తీబాట" వంటి కార్యక్రమాల ద్వారా కాలనీలు, గ్రామాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళు తున్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలోనూ ముందుంటున్నారు.

**బాధిత కుటుంబాలకు అండగా...**

అనారోగ్యం, ప్రమాదాలు,ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొం టున్న కుటుంబాలను స్వయంగా పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవడం ఆయన సేవా కార్యక్రమాల్లో ముఖ్యమైన అంశం. ప్రజలకు అండగా నిలవడం ప్రజాప్రతినిధి బాధ్యత అనే భావనతో ముందుకు సాగుతున్నారు.

**తెలంగాణ ఉద్యమం నుంచి గుర్తింపు...**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన గోలి శ్రీనివాస్ రెడ్డి ఉద్యమ నాయకుడిగా గుర్తింపు పొందారు. ఉద్యమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఫుడ్ కమిషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించింది.

**తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర...**

2023లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియామకం.ఆహార హక్కు చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి.పాఠశాలలు, గురుకులాలు, అంగన్‌వాడీల్లో ఆకస్మిక తనిఖీలు. ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాలు, కాలనీల్లో నిరంతర పర్యటనలు. బాధిత కుటుంబాలకు పరామర్శ,ప్రభుత్వ సహాయం అందించేందుకు కృషి.

**ముగింపు:**

"ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ బాధ్యత.. ఆ బాధ్యత సక్రమంగా అమలవుతున్నదో లేదో పర్యవేక్షించడం మా బాధ్యత" అనే లక్ష్యంతో గోలి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా తన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఉద్యమ నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం నేడు ప్రజాసేవలో మరో అధ్యాయంగా కొనసాగుతోంది. కల్వకుర్తి నియోజకవర్గంలో తనకంటూ ముద్ర వేసుకున్న ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి టికెట్ పై గురివేశాడన్నడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజలలోనే ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తి గోలి శ్రీనివాస్ రెడ్డి.ఈ మధ్యకాలంలో పార్టీలో నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ తనదైన శైలిలో ముద్ర వేస్తూ ప్రజలకు చేరువవుతున్నాడు.

# ఎల్నినో , నానో యూరియాపై రైతులకు అవగాహన



మిడ్జిల్, జులై 18 (జనంసాక్షి): మండలంలోని మసిగొండ్లపల్లి గ్రామంలో ఎల్నినో.నానో యూరియా పై శనివారం ఏ ఈ ఓ అనిత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఎల్నినో. ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నాయి రైతులు ఆరుతడి పంటలతో వ్యవసాయం సాగించాలని సూచించారు ఆరుతడి పంటలకు. నానో యూరియా తోపాటు. ఫార్మర్ ఫార్మసిస్ట్రేషన్ మరియు పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదా శ్రీశైలం యాదవ్. గ్రామ రైతులు యువకులు ఉన్నారు.